ఒద్దిరాజు సోదరుల

# మేనరికం

మరికొన్ని నాటకాలు



**ఒద్దిరాజు సోదరులు:** తెలుగునాట తెలంగాణ సాహిత్య, సాంస్కృతిక వికాసంలో వీరి పాత్ర గణనీయమైనది. ఈ ఇద్దరూ సంఘసేవలోనూ, సాహిత్యసేవలోనూ వైతాళికుల వలె కృషి చేశారు. వరంగల్ జిల్లా కేసముద్రం మండలంలోని ఇనుగుర్తి గ్రామంలో జన్మించారు. ఒద్దిరాజు సోదరుల్లో పెద్దవారయిన సీతారామచంద్రరావు గారు 2 ఏప్రిల్ 1887లో జన్మించారు. వీరి తల్లిదండ్రులు రంగనాయకమ్మ, వెంకటరామారావు. కాగా సీతారామచంద్రరావు గారి తమ్ముడు రాఘవ రంగారావు గారు 4 ఏప్రిల్ 1894న జన్మించారు. వీరిని నరసింహారావుగారు, రంగనాయకమ్మగారు దత్తత తీసుకొని పెంచినారు. ఈ ఇద్దరు సోదరులు చిన్నతనం నుంచి కలిసి తిరిగారు. కలిసి చదువుకున్నారు. ఆలోచనల్ని పంచుకున్నారు. ఇద్దరూ కలిసి అనేక ప్రయోగాలు చేశారు. కొత్తదనం కోసం వెతుకులాట వీరిద్దరి జీవితంలో కనిపించే ప్రధానాంశం. తెలియని విషయాల్ని నేర్చుకోవాలన్న తపన ఇద్దరిలోనూ ప్రస్ఫుటంగా కనిపించేది. జీవితాన్ని సృజనాత్మకంగా మలుచుకోడానికి ఎవరి పద్ధతిలో వారు కృషి చేశారు. భాషల్ని నేర్చుకోవడంలోనూ, సాహిత్యరచనలు అధ్యయనం చేయడంలోనూ, స్వయంగా రచనా వ్యాసంగం నిర్వహించడంలోనూ విలక్షణమైన రీతిన ముందుకు వెళ్ళారు. తమకు తాము అనేక దారులు వేసుకున్నారు. బిరుదరాజు రామరాజు గారు చెప్పినట్టు ఒద్దిరాజు వారి సౌదార్యము లోకమునకు అత్యంతాదర్శం కాదగినది. రచనా వ్యాసంగానికి సంబంధించి వస్తే ఒద్దిరాజు సోదరులు కలిసియు విడివిడిగాను అనేక నవలలు, నాటకాలు, పద్యకృతులు, మహాకావ్యములు, ఖండకావ్యములు, గేయాలు, శాస్త్రగ్రంథాలు, నవీన విజ్ఞాన గ్రంథాలు సంస్కృత ద్రావిడ అనువాదాలు అనేకం రచించారు. ఇప్పటికీ అముద్రితంగా వుండిపోయిన రచనలు అనేకం. ఆ రచనలు ఈతరం పాఠకుల కోసం వెలుగులోకి రావలసిన అవసరం ఉంది. దీనిని గుర్తించినందునే మొదటగా వారు రాసిన నాటకాలు, ఇతర రచనలు ఇప్పుడు పుస్తకరూపంలో వెలుగులోకి వస్తున్నాయి. ఇందులో భాగంగా ఒద్దిరాజు సోదరులు రాసిన తొమ్మిది నాటకాలు ఈతరం పాఠకుల ముందుకు వస్తున్నాయి.

ఒద్దిరాజు సోదరుల

# మేనరికం

మరికొన్ని నాటకాలు

పాలపిట్ట బుక్స్
హైదరాబాద్

**Oddiraju Sodarula**

**MENARIKAM**
**Marikonni Natakalu**

© Writer

| | | |
|---|---|---|
| Cover Design | : | Naseer Shaik |
| First Edition | : | April, 2012 |
| For Copies | : | Palapitta Books<br># 16-11-20/6/1/1<br>403, Vijayasai Residency<br>Saleem Nagar, Malakpet<br>Hyderabad - 500 036<br>Phone: 040-2767 8430<br>palapittabooks@gmail.com |
| Printed at | : | Charita Impressions<br>Azamabad, Hyderabad<br>Ph.040-2767 8411 |
| Price | : | ₹ 100 |

# మానవ స్వభావ చిత్రణ

సామాజిక జీవితంలో సాధారణంగా కనిపించే అంశాల్లోని లోతునీ, తీవ్రతనీ చర్చిస్తూ ఉత్తమమైన నాటకాలు రాశారు ఒద్దిరాజు సోదరులు. వారు రాసిన నాటకాల్ని మూడు భాగాలుగా చేసి మూడు పుస్తకాలుగా అందిస్తున్నాం. వాటిలో ఒకటి 'మగసంసారం'. రెండోది 'మేనరికం' మరికొన్ని నాటకాలు. దీనిలో మేనరికం, ఆడపెత్తనం, మేనత్త, మైత్రి పరిణతి అనే నాటకాలున్నాయి. మారిన సామాజిక సంబంధాల నేపథ్యంలో మేనరికం చేసుకోడాన్ని ఈ తరంలో చాలామంది వ్యతిరేకిస్తున్నారు. కానీ అరవై ఏళ్ళ కిందటి వరకు మేనరికం ఉంటే ఆ సంబంధాన్ని చేసుకోవడం తెలుగువారి సంప్రదాయాల్లో ప్రముఖమైంది. మేనరికం ఉండగా మరో సంబంధాన్ని వెదుక్కోడం చాలా అవమానంగా భావించేవారు. తమకు ఏం తక్కువైందని మరో పెళ్ళి సంబంధం వెతుక్కుంటున్నారని నిష్టూరాలాడేవారు. కేవలం డబ్బు ఆశ, కట్నం ఎక్కువ వస్తుందన్న ఆరాటం కారణంగా మేనరికాన్ని కాదనుకునేవారు. డబ్బుకోసం అయినవాళ్ళను, తమ దగ్గరివాళ్ళ సంబంధాల్ని వదులుకోడం వివేకం కాదన్న అభిప్రాయాలుండేవి.

ఈ అంశాల చుట్టూరా తిరుగాడుతూ రూపొందిన నాటకమే 'మేనరికం'. మరో కోణంలోంచి 'మేనత్త' నాటకం ఆసక్తికరంగా రూపొందింది. 'ఆడపెత్తనం' అనే నాటకం మనుషుల స్వాభావిక నైజాన్ని చర్చకు పెట్టింది. మైత్రి పరిణతి మరో విశిష్ట నాటకం. ఈ నాలుగు నాటకాల సముదాయమే ఈ పుస్తకం. ఒద్దిరాజు సోదరుల రచనల్లో ఒక భాగమైన ఈ నాటకాల రచన వెనుక వారు పడిన ఘర్షణని అర్థం చేసుకోవాలి.

ప్రదర్శనాయోగ్యమే కాదు పఠన యోగ్యమైన నాటకాలివి. సరళమైన సంభాషణల శైలి వల్ల నాటకాలు రక్తి కడతాయి. దేశ స్వాతంత్ర్యానికి పూర్వమే ఈ నాటకాలు రాశారు ఒద్దిరాజు సోదరులు. ఆ కాలంలో సమాజాన్ని వేధిస్తున్న అనేకానేక సమస్యలే ఈ నాటకాలకు ఇతివృత్తాలయ్యాయి. అరవై సంవత్సరాల కిందటి పరిస్థితుల్లో పెద్దగా మార్పులేదు. ఈ నేపథ్యంలోంచి చూసినప్పుడు ఈ నాటకాలకు ఎంతో ప్రాధాన్యం ఉంది. వీటిని అధ్యయనం చేయడం పాఠకులకే కాదు, రచయితలకు కూడా ఉపయుక్తం. అందుకే ఒద్దిరాజు సోదరుల నాటకాల్ని తీసుకువస్తున్నాం. మా ఇతర రచనల మాదిరిగా ఈ నాటకాల్ని పాఠకులు సమాదరిస్తారని ఆశిస్తున్నాం.

**– పాలపిట్ట బుక్స్**

## ఇందులో...

మేనరికము ........................................ 7

ఆడపెత్తనము ..................................... 80

మేనత్త ........................................... 129

మైత్రి పరిణతి .................................... 165

॥ శ్రీ ః ॥

# మేనరికము

## 1వ దృశ్యము

ప్రదేశము - విద్యాలయము తోట.

ప్రవేశము - విశ్వపతి, మోహిని కూర్చొండియుందురు.

విశ్వపతి - ఈనాడు మోహిని క్లాసుకి అతి వారం పట్టిందే.

మోహిని - దానికేమిలెండి. అప్పుడప్పుడు అలా జరుగుతూనే ఉంటుంది, కాని నాకు అక్కడ కూర్చొని ఉండి చాలసేపైందేమో?

విశ్వపతి - ఏమంత చాలసేపులే - అఱగంట. ఎందుకు ఆలస్యమైంది?

మోహిని - ఏవో కొన్ని గచ్ఛద్వ్యాభ్యాస సూచల్ని ఫిలాసఫి గుఱించి నోటు చేసుకోవలసి.

విశ్వపతి - ఇంతసేపుంటాడేమి క్లాసులో మీ ఫిలాసఫి ప్రొపెసరుగారు?

మోహిని - ఎబ్బే! నల్లబల్ల కాపి. వ్రాసుకోక తప్పదు కదా?

విశ్వపతి - ఎలా తప్పుతుంది. ఎఫ్.ఎ.క్లాసుకి ఇది ఐచ్చికమైనప్పుడు?

మోహిని - ఐతే ఏం బావయ్యా? ఎక్కడ మొదలు అక్కడన్నట్టు - ఆ నోటంతా.

విశ్వపతి - అలా ఐతే ముందెలాగ?

మోహిని - నాకు మీరో చెయ్యి ఇయ్యాలి.

విశ్వపతి - ఒక్కటేం గ్రహచారం. రెండు చేతులూ యిస్తా. ఈయకుంటే నేను విశ్వపతినే కాదు.

మోహిని - ఎందుకు?

విశ్వపతి - నీవు నాకు మేనమామ కూతురివైనందుకు ఒహటి, నేను నీకు మేనత్త కొడుకునైందుకు ఒహటి – రెండు చేతులు నీకు సమర్పిస్తాను.

మోహిని - (నవ్వి – సన్నధ్వనిలో) అన్ని సమర్పించారు, మాటలే – మేము పేదవాళ్లం. మా విషయమై మాట నిలుపుకొనేవాళ్లు కూడా ఉంటారా అని అనుమానం.

విశ్వపతి - ఎవళ్ల మాట నాకెందుకు? మోహిని! నేను మాత్రం నిలుపుకుంటాను. నా చెయ్యి నీకెందుకు కావల్సివచ్చిందో స్పష్టం చేస్తావా?

మోహిని - ఫిలాసఫిలో మీ సహాయం లేకుంటె పరీక్షలో నెగ్గుతానని పించదు.

విశ్వపతి - ఐతె – ఇన్నాళ్ల నుంచి ఎందుకు చెప్పావు కావు? నా చేతిని నీ వద్దనే పెట్టి ఉందునే.

మోహిని - మీకూ అడిగినంత ఉందిగా బావయా! చదవడమూ – వ్రాయటమూ – మలపటమూ– మఱవటము కూడా.

విశ్వపతి - (నవ్వి) నా బి.ఏ. పరీక్షకా ఈ లక్షణాలన్నీ?

మోహిని - (తల ఓర చేసికొని) అనుకుంటా.

విశ్వపతి - అనుకుంటే బాధలేదు, మోహిని! కాని అనుకున్నంత లేదు – నిరుడు తప్పిన పరీక్ష కాదు?

మోహిని - ఐతే – నా అదృష్టమన్న మాటే, కాని –

విశ్వపతి - ఇంకా కానీ అర్ధణాలేమిటి?

మోహిని - (నవ్వి) ఊహించండి, బావయ్య!

విశ్వపతి - మగవాళ్ల బుద్ధి సునిశితం కాదని అనేకులు ఇదివరకే అంగీకరించారు.

మోహిని - పోనీయండి. ఐతే - నేనే చేస్తా. మీరే స్థలాన ఉండి చెప్పుతారు - నేనే స్థలాన ఉండి నేర్చుకోవాలి - అని.

విశ్వపతి - మన ఇద్దఱికీ ఒక్క చోట పనికి రాదా?

మోహిని - (కొంచెమాగి - మంద్రధ్వనితో) మనకి పనికి వస్తె మనవాళ్లకి పనికిరావాలిగా!

విశ్వపతి - (సాభిప్రాయముగా తలనూపుచు) మనవాళ్లకి - పనికిరావాలిగా

మోహిని - (కన్నులు విప్పి విశ్వపతిని చూచును)

విశ్వపతి - మనం మన నిశ్చయాల్లో పాతుకొని ఉంటే సరి - ఈనాడు - ఇదివరకే ఆలస్యమైంది. వెళ్లుదామా? (రాగవరుసతో పాడును).

తే॥ గీ॥ మనసు గలిసి బండియునెద్లు మలలనెక్కు
పైకి బాఱు నిష్టములేమి వాగు నీరు
ఆ నదిష్టము లేక స్తన్యమును బాల
మనుదిన జూచు బసిబాల మనసుగలుగ.

(స్మరణనభినయించి) మోహినీ! నీ కవిత్వం ఏదీ ఒక్కసారి వినిపించు - విని చాలా నాళ్లైంది.

మోహిని - (సిగ్గునభినయించి) నేను - పద్యాలు అవి - వ్రాయటం -

విశ్వపతి - విరివిగా సాగిస్తున్నావన్నమాట - కనుకనే - ఏదీ, ఒక లెటస్టు పద్యం వినిపించు - సంతోషిస్తా.

మోహిని - ఆడదాని కవిత్వం మగవాళ్లకి ఏమి రుచిస్తుంది.

విశ్వపతి - పానుగంటి లక్ష్మీనరసింహారావు గారేమన్నారో చెప్పానే - "అనురాగాల గనియైన ఆడదే కవిత్వం చెప్పాలి - అగాధ హృదయమైన ఆడదే కవిత్వం చెప్పాలి..." అని.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=1001**

* * *

**Read other books of Oddiraju Brothers @**

**http://kinige.com/kbrowse.php?via=author&id=346**